క్లుప్తంగా

నాగేశ్వరరెడ్డికి పద్మవిభూషణ్ రావడం గర్వకారణం



డాక్టర్ నాగేశ్వరరెడ్డిని అభినందిస్తున్న ఎమ్మెల్సీ.వై.శివరామిరెడ్డి

వజ్రకరూరు: ప్రముఖ వైద్యులు, పరిశోధకులు, ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రో ఎంటరాలజీ అధినేత డాక్టర్ దువ్వూరి నాగేశ్వరరెడ్డికి పద్మ విభూషణ్ రావడం గర్వకారణమని ఎమ్మెల్సీ వై. శివరామిరెడ్డి అన్నారు. మంగళవారం ఆయన హైదరాబాద్‌కు వెళ్లి అవార్డు గ్రహీత డాక్టర్ నాగేశ్వరరెడ్డిని కలిసి అభినందనలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్సీ శివరామిరెడ్డి మాట్లాడుతూ వైద్యరంగంలో డాక్టర్ నాగేశ్వరరెడ్డి చేసిన సేవలు, పరిశోధనలకు గాను పద్మవిభూషణ్ అవార్డు దక్కిందన్నారు. ఇది తెలుగువారికి ఎంతో గర్వ కారణమన్నారు. డాక్టర్ నాగేశ్వరరెడ్డి చేస్తున్న సేవలకు భవిష్యత్తులో మరిన్ని అవార్డులు రావాలని ఆయన కోరుకున్నారు.

పూర్వ విద్యార్థుల దాతృత్వం

బెళుగుప్ప: మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్ 2003–04 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు దాతృత్వాన్ని చాటుకున్నారు. అప్పటి మిత్రులంతా కలిసి పాఠశాల ఆవరణలో సరస్వతి మందిరాన్ని నిర్మించాలని, జెండా కట్టతో కూడిన వేదిక ఏర్పాటు చేయాలని తలచారు. అనుకున్నదే తడవుగా పాఠశాల అభివృద్ధికి చేయూతనిస్తున్నారు. ప్రస్తుతం పనులన్నీ పూర్తికావడంతో ఈనెల 31న సరస్వతి విగ్రహాన్ని ప్రతిష్ఠించనున్నారు. సరస్వతి విగ్రహాన్ని రాజస్థాన్‌లోని జైపూర్‌లో అధునాతన పాలరాతి విగ్రహాన్ని రూ.2 లక్షలు వెచ్చించి తయారు చేయించారు. పాఠశాలలో సుమారు రూ.6లక్షల పైగా వ్యయంతో పనులు చేపట్టారు. వెంటనే పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించేందుకు తీర్మానించారు. పాఠశాలను మరింత అభివృద్ధి చేయడం తమ లక్ష్యమని పూర్వ విద్యార్థులు అంటున్నారు.

నల్లబండలు తొలగింపు

గుమ్మఘట్ట: మండలంలోని పూలకుంట సమీపంలో వడ్డే తిమ్మారెడ్డి భార్య వడ్డే అంజినమ్మకు గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో ఇంటి పట్టా మంజూరు చేశారు. ఈ స్థలాన్ని టీడీపీ నాయకుడు ఆక్రమించాడు. దీనిపై 'టీడీపీ నేత దౌర్జన్యం' శీర్షికన వార్త ప్రచురితమైంది. దీనిపై స్పందించిన రెవెన్యూ అధికారులు గ్రామానికి చేరుకొని వడ్డే అంజినమ్మ స్థలంలో పాతిన నల్ల బండలను తొలగించారు. ఆర్‌ఐ రామాంజనేయులు, వీఆర్వోలు మాంతేశ్, రుద్రముని, సర్వేయర్ తరుణ్, వీఆర్‌ఏ లోకేష్ పాల్గొన్నారు.

ఉలవ పంటకు నిప్పు


రాయదుర్గంటౌన్: పట్టణ శివారు బీటీపీ రోడ్డు ఇందిరమ్మ కాలనీ సమీపంలో పురుషోత్తం అనే రైతుకు చెందిన ఉలవ పంటకు దుండగులు నిప్పు పెట్టారు. రైతు పురుషోత్తం సొంత ఎకరం పొలంతోపాటు మరో పదెకరాలు కౌలుకు తీసుకొని ఉలవ సాగు చేశారు. పంట నూర్పిడి చేసేందుకు కొండగుట్ట వద్ద బండపై కుప్ప వేశారు. మిషన్‌తో నూర్పిడి చేయాలని సిద్ధమవుతుండగా, మంగళవారం ఉదయం గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టారు. దీంతో పంట పూర్తిగా కాలిపోయింది. ఫైర్ సిబ్బంది అక్కడికి చేరుకొని కేసు నమోదు చేసుకున్నారు. పంట కాలిపోవడంతో దాదాపు రూ.2 లక్షల దాకా నష్టం పోయినట్లు రైతు పురుషోత్తం ఆవేదన వ్యక్తం చేశాడు.

జాగ్రత్తలు తీసుకోవాలి

బొమ్మనహాళ్: పశువులు, జీవాల పెంపకంలో జాగ్రత్తలు తీసుకోవాలని పాడి రైతులు, కాపరులకు పశువైద్యశాఖ డాక్టర్ వెంకటరెడ్డి సూచించారు. మంగళవారం మండలంలోని చంద్రగిరిలో పశువైద్య శిబిరం నిర్వహించారు. అనంతరం గొర్రెలు, మేకలు, గేదెలు, లేగ దూడలకు వైద్య పరీక్షలు చేసి, మందులు పంపిణీ చేశారు.

బెళుగుప్ప: జీడిపల్లిలో మండల శ్రీసత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో పశువైద్య అధికారులు పశువైద్య శిబిరం మంగళవారం నిర్వహించారు. మండల పశు వైద్యాధికారి రమేష్, ప్రముఖ పశువైద్య గైనిక్ నిపుణులు రిటైర్డ్ డీడీ పున్నయ్య, సుధాకర్‌లతో కలిసి పశువులకు వైద్య పరీక్షలు చేశారు. పశు వైద్య శిబిరం తమ గ్రామంలో పశు పోషకులకు మేలు చేకూర్చిందని సర్పంచ్ వెంకటనాయుడు తెలిపారు. కళ్యాణదుర్గం డీడీ శ్రీనివాసగుప్త, కేవీకే పశు వైద్యాధికారిణి హరిణి, స్రవంతి, సత్యసాయి సేవా సమితి జిల్లా అధ్యక్షులు రామచంద్రమూర్తి, కన్వీనర్ నరసింహ, మండల కమిటీ సభ్యులు ఓం ప్రకాశ్, శ్రీనివాస రెడ్డి, హనుమంతప్ప తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన సేవలు అందించండి



రిబ్బన్ కట్ చేస్తున్న జీఎం మిథిన్‌తాయ

వజ్రకరూరు: ఖాతాదారులు, వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలని అందించాలని కెనరా బ్యాంకు జీఎం మిథిన్‌తాయ సూచించారు. మంగళవారం కొనకొండ్లలో కెనరా బ్యాంకు రెనోవేషన్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఎమ్మెల్సీ శివరామిరెడ్డి తనయుడు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర నాయకుడు వై.భీమిరెడ్డి, కెనరా బ్యాంకు ఆర్‌ఎం లారెన్స్ హాజరయ్యారు. భీమిరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని కోరారు. కార్యక్రమంలో కెనరా బ్యాంకు మేనేజర్ బాలాజీ, గ్రామస్తులు మోహన్‌రావు,కిరణ్, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.





శ్రీరామా.. నీళ్లన్నీ పాయె!

'నీటి ఎద్దడి రాకుండా ఉండాలంటే బొట్టు బొట్టూ ఒడిసి పట్టాలి.. జనం గొంతు తడవాలంటే నీటి లీకేజీలు అరికట్టాలి'..ఇలా ప్రకటనలు, ప్రచార హోర్డింగులు సరే.. చుక్కనీరు దొరక్క అవస్థలు పడుతుంటే.. వందలాది గ్రామాల దాహం తీర్చే శ్రీరామరెడ్డి తాగునీరు సరఫరా పైపులైన్ లీకేజీ అయ్యి నీరంతా వృథాగా పోతున్నా పట్టించుకునేవారు లేరు. ఏదో ఓ చోట ఫౌంటేన్‌ను తలపించేలా ప్రధాన పైపులైన్ లీకేజీ అవుతోంది. దీంతో ప్రజావసరాలకు తగ్గట్టుగా నీరు దొరకడం గగనమైంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకొచ్చాక పథకంపై పర్యవేక్షణ గాడితప్పింది. వేసవి సమీపిస్తుండడంతో లీకేజీలు అరికట్టి, తాగునీరు సక్రమంగా సరఫరా చేయాలని ప్రజలు కోరుతున్నారు.

- శ్రీరామరెడ్డి పథకం పైపులైన్ లీకేజీతో తాగునీరు వృథా
- నీరులేక అవస్థలు పడుతున్న జనం
- లీకేజీలు మరమ్మతు చేయించని అధికారులు
- గుక్కెడు నీరివ్వండంటూ రోడ్డెక్కుతున్న ప్రజలు



గుమ్మఘట్ట మండలం రంగచేడులో ఓవర్‌హెడ్ ట్యాంకు నుంచి లీకేజీ అవుతున్న నీరు

రాయదుర్గం: జిల్లాలోని పీఏబీఆర్ డ్యాం నుంచి ఉమ్మడి జిల్లాల్లోని రాయదుర్గం, కళ్యాణదుర్గం, మడకశిర, హిందూపురం, పెనుగొండ నియోజకవర్గాల్లో 702 గ్రామాలకు «శ్రీరామరెడ్డి» పథకం నిత్యం 63 ఎంఎల్‌డీ తాగునీరు సరఫరా అవుతుంది. రాయదుర్గం నియోజకవర్గంలోని కణేకల్లు– రాయదుర్గం ప్రధానమార్గం మధ్యలోని కొంతానపల్లి వద్ద ఫ్లాంచ్ పగిలిపోయి నీరంతా వృథాగా పొలాల్లోకి వెళ్లిపోతుంది. అలాగే పట్టణంలోని భంభంస్వామి దారిలో మరో ఫ్లాంచ్ పగిలింది. ఇక్కడ వందలాది లీటర్ల నీరు వృథాగా బయటకు వెళ్తోంది. గుమ్మఘట్ట మండలం రంగచేడు ఓహెచ్‌ఆర్ వద్ద నీటి లీకేజీలు ఎక్కువగా కనిస్తున్నాయి. ఈ నీటిని కొందరు దర్జాగా పొలానికి వినియోగిస్తున్నట్టు తెలుస్తోంది. ఇలా ఉమ్మడి జిల్లాల్లోని చాలా చోట్ల లీకేజీలు పెరిగిపోయాయి. దీంతో కుళాయిలకు నీరు చేరడం నీరసించిపోతుంది. వేసవి సమీపిస్తుండడంతో లీకేజీలు అరికట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

వేసవికి ముందే తాగునీటికి కష్టాలు

- నక్కలపల్లిలో సమస్య తీవ్రం

బెళుగుప్ప: మండలంలోని పలు గ్రామాల్లో వేసవికి ముందు తాగునీటికి ప్రజలు అవస్థలు పడుతున్నారు. గ్రామంలో కొన్ని రోజులుగా తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. గ్రామస్తులు తాగునీటి కోసం సమీప పొలాల్లోకి వెళ్లి డ్రమ్ములకు నింపి ట్రాక్టర్ల ద్వారా తెచ్చుకోవాల్సి వస్తోంది. గ్రామానికి ఒకే తాగునీటి పథకం ద్వారా నీరు సరపరా కావడంతో అవి సరిపోవడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామానికి ప్రధానంగా సరఫరా అవుతున్న శ్రీరామరెడ్డి తాగునీరు పథకం నీరు కూడా వారం రోజులుగా సక్రమంగా రాకపోవడంతో సమస్య మరింత జటిలంగా మారింది. గ్రామంలోని షిర్డీ సాయిబాబా ఆలయం వద్ద ఉన్న బోరుబావి నుంచి గ్రామస్తులు నీరు తెచ్చుకొని పొదుపుగా వాడుకుంటున్నారు. గ్రామంలో వేసవి ప్రారంభం కాకముందే నీటి సమస్య ఇలా ఉంటే.. ఇక భవిష్యత్‌లో పరిస్థితి ఊహించలేమని, సమస్యపై అధికారులు దృష్టి సారించి అదనపు బోరు బావులను తవ్వించాలని గ్రామస్తులు కోరుతున్నారు.



నక్కలపల్లిలో పబ్లిక్ కొళాయిల వద్ద తాగునీటి కోసం బిందెలతో వేచి ఉన్న మహిళలు

నీటి కోసం రోడ్డెక్కిన పట్టణవాసులు..

పట్టణంలోని ఎంసీఏ లేఔట్‌లో దాహం కేకలు వినిపిస్తున్నాయి. తాగునీటి కోసం కాళీ బిందెలు చేతపట్టుకొని కణేకల్లు, రాయదుర్గం ప్రధాన రహదారిపై మహిళలు గంటల తరబడి బైఠాయించి, నిరసన తెలియజేశారు. కమిషనర్ రావాలి .. సమస్య పరిష్కరించాలంటూ నినాదాలు చేశారు. వేసవికి ముందే నీటి కష్టాలు మొదలయ్యాయని అధికారులను నిలదీశారు. ఇలా రాయదుర్గం, కళ్యాణదుర్గం, ఉరవకొండ నియోజకవర్గాల్లోని పీడబ్ల్యూఎస్, సీపీడబ్ల్యూఎస్, ఎంపీడబ్ల్యూఎస్, డైరెక్ట్ పంపింగ్ పథకాల్లోనూ చాలా చోట్ల నీటి సమస్య ఉత్పన్నమైంది. అయినా అధికారులు ముందస్తుగా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టలేకపోతున్నారు.

సమస్య పరిష్కారానికి చర్యలు..

గ్రామంలో తాగునీటి సమస్య ఉన్నట్లు మా దృష్టికి వచ్చింది. ఇప్పటికే సమస్యను గుర్తించి పరిష్కారానికి చర్యలు చేపట్టాం. శ్రీరామరెడ్డి తాగునీటి సరఫరాకు అదనపు మోటారుతో పాటు గ్రామంలోను అదనపు బోరు బావి ఏర్పాటు చేసి, మోటార్ల బిగించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. వేసవికి ముందే తాగునీటి సమస్య లేకుండా చూస్తాం.

– విష్ణువర్ధన్, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ

తాగునీటి సమస్య జటిలం



మా గ్రామంలో తాగునీటి సమస్య జటిలంగా మారింది. బోరుబావుల నీరు గ్రామానికి గ్రామంలో ఏమూలకూ సరిపోవడంలేదు. వ్యవసాయ పొలాల వద్దకు వెళ్లి బోరుబావుల నీరు తెచ్చుకోవాల్సి వస్తోంది. శ్రీరామరెడ్డి తాగునీటి పథకం నీరు కూడా సక్రమంగా సరఫరా కావడంలేదు. వేసవికి ముందే సమస్య ఉంది. వేసవిలో సమస్య మరింత ఎక్కువయ్యే అవకాశం ఉంది. అధికారులు దృష్టి సారించి, సమస్య పరిష్కరించాలి.

– భాస్కర్‌రెడ్డి, నక్కలపల్లి గ్రామం

లీకేజీలు అరికడతాం

ప్రధాన పైప్‌లైన్లలో కొన్నిచోట్ల లీకేజీలు ఉన్నాయి. వాటిని అరికట్టేలా చర్యలు చేపట్టాం. కొన్నిచోట్ల పైప్‌లైన్ల మరమ్మతులు, కొత్త పైప్‌ల ఏర్పాటు పనులు జరుగుతున్నాయి. తాత్కాలికంగా లీకేజీలు అరికట్టేలా కృషి చేస్తున్నాం. ప్రజలకు సమృద్ధిగా తాగునీరందించేలా చర్యలు చేపడతాం. రంగచేడులో పొలాలకు నీరు వినియోగిస్తున్నట్టు మా దృష్టికి రాలేదు. పరిశీలించి చర్యలు చేపడతాం.

– దీపిక, శ్రీరామిరెడ్డి సెక్షన్ జేఈ, పీఏబీఆర్

అనవసర పనులకు నిధుల కేటాయింపు తగదు

- అధికారులను ప్రశ్నించిన కౌన్సిల్ సభ్యులు



సమస్యలను మున్సిపల్ కౌన్సిల్‌మీట్‌లో ప్రస్తావిస్తున్న సభ్యులు

రాయదుర్గంటౌన్: ఇప్పటికే నిధుల కొరత తీవ్రంగా ఉంది.. ప్రతి పనికీ సాధారణ నిధులపైనే ఆధార పడ్డాం.. ఇలాంటి పరిస్థితుల్లో అవసరం లేని వాటికి రూ.లక్షల్లో నిధులు కేటాయించడం సరికాదని 28వ వార్డు కౌన్సిలర్ గోవిందరాజులు అధికారులను ప్రశ్నించారు. మంగళవారం మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. తొలుత అజెండాలోని అంశాలను సిబ్బంది చదివి వినిపించారు. కౌన్సిలర్ గోవిందరాజులు పార్కులు, కూరగాయల మార్కెట్‌పై అంతస్తు మరమ్మతులకు రూ.26 లక్షలు కేటాయించడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రత్యేక గ్రాంటు కోసం ప్రతిపాదించాలేగానీ సాధారణ నిధులను ఖర్చు చేయడం సరికాదన్నారు. ఈ నిధులను సీసీ రోడ్డు, డ్రైనేజీ ఏర్పాటుకు కేటాయించాలని డిమాండ్ చేస్తూ 4, 6 అంశాలను వాయిదా వేయాలన్నారు. దీంతో కౌన్సిలర్ల డిమాండ్ మేరకు రెండు అంశాలను వాయిదా వేసి, అజెండాలోని అంశాలను కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఒకటో వార్డు కౌన్సిలర్ భీమనపల్లి నాగవేణి మాట్లాడుతూ వార్డు పరిధిలోని కంపోస్ట్ యార్డుతో తీవ్ర కాలుష్య ఉందన్నారు. కౌన్సిలర్ పద్మజ మాట్లా డుతూ కూరగాయల మార్కెట్ బయట రోడ్లపై చిరు వ్యాపారాలతో సమస్య ఉందని, వారందరినీ మార్కెట్ లోపల ఖాళీ స్థలంలో వ్యాపారాలు చేసుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. దోమల బెడద అధికంగా ఉందని, ఫాగింగ్ యంత్రాలను మరమ్మతు చేయించి వినియోగంలోకి తేవాలని కౌన్సిలర్ గోవిందరాజులు కోరారు. కౌన్సిలర్ ప్రశాంతి మాట్లాడుతూ 1వ వార్డు వైఎస్సార్ విగ్రహం కాలనీ ఇండస్ట్రియల్ ఏరియా అని ఇంటి నిర్మాణాలకు అనుమతి ఇవ్వడం లేదని, మాస్టర్ ప్లాన్ మార్చాలని కమిషనర్ దివాకర్‌రెడ్డిని కోరారు.

పందేల కోసం ఎద్దుల ప్రాణాలతో చెలగాటం



ఐదు బండ్లలోని 50 కిలోల 105 జొన్న బస్తాలను లాగుతున్న ఎద్దు

బొమ్మనహాళ్: కొందరు యువ రైతులు సరదా కోసం పందేలు వేసి ఎద్దుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. ఇటీవల మండంలోని దేవగిరి గ్రామంలో కొందరు ఐదు బండ్లతో 70 ధాన్యం బస్తాలు వేసి ఒంటి ఎద్దుతో కిలోమీటర్ లాగించారు. గోవిందవాడ గ్రామంలో కొందరు యువ రైతులు ఐదు బండ్లలో 80 ధాన్యం బస్తాలు వేసి, ఒంటి ఎద్దుతో మూడు కిలోమీటర్లు లాగించారు. పొరుగు గ్రామాల రైతులు ఎద్దుతో బస్తాలు లాగించాం.. మేమేం తక్కువ అని దర్గాహొన్నూరులో 5 బండ్లలో 50 కిలోలు ఉండే 105 జొన్న బస్తాలు (7 టన్నులు) ఒకే ఎద్దుతో రెండు కిలోమీటర్లు లాగించారు.

మహిళలకు చట్టాలపై అవగాహన అవసరం



బెళుగుప్ప: న్యాయ విజ్ఞాన సదస్సులో మాట్లాడుతున్న న్యాయవాది పార్థసారథి



కూడేరులో చట్టాలపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం (చిత్రంలో) న్యాయమూర్తి శివప్రసాద్ యాదవ్

- జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి శివప్రసాద్‌యాదవ్

కూడేరు: ప్రతి మహిళా చట్టాలపై సమగ్రంగా అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి శివప్రసాద్ యాదవ్ తెలిపారు. మంగళవారం కూడేరులోని ఎంపీడీఓ కార్యాలయంలో జాతీయ మహిళా కమిషన్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో 'మహిళా న్యాయ విజ్ఞాన సదస్సు' నిర్వహించారు. జడ్జి శివప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ చట్టాలపై అవగాహన ఉంటేనే తమకు జరిగే అన్యాయాలపై ప్రశ్నించొచ్చన్నారు. బాలికలు, మహిళలపై జరుగుతున్న లైంగిక వేధింపులను అరికట్టేందుకు తీసుకోవాల్సిన జాగ్రతలపై తెలియజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కుళ్లాయి స్వామి, సీడీపీఓ శ్రీదేవి, ఎంఈఓ మహమ్మద్ గౌస్, ఈఓఆర్డీ రాధాకృష్ణ, ఏపీఎం దేవానంద ఫిలిప్సన్, అధికారులు, మహిళలు పాల్గొన్నారు.

మహిళలను జాగృతం చేసేందుకే సదస్సులు

బెళుగుప్ప: సమాజంలో మహిళలు మోసపోకుండా జాగృతం చేసేందుకు కళ్యాణదుర్గం మండలం న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విధాన్‌సే సమాధాన్ కార్యక్రమంలో భాగంగా న్యాయ విజ్ఞాన సదస్సులు మంగళవారం నిర్వహించారు. మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో తహసీల్దార్ షర్మిళ, ఎంపీడీఓ లక్ష్మీనారాయణ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సురేఖ, ఎస్‌ఐ శివలతో కలసి మండల మహిళా సంఘాల సభ్యులకు ఏర్పాటు చేసిన మహిళా న్యాయ విజ్ఞాన సదస్సుకు ముఖ్య అతిథులుగా ప్రముఖ న్యాయవాదులు, కార్యక్రమ రిసోర్సు పర్సన్‌లు పార్థసారథి, దాదాఖలందర్ హాజరయ్యారు.

పౌష్టికాహారం సక్రమంగా అందించాలి



కూడేరు: మాట్లాడుతున్న సీడీపీఓ శ్రీదేవి

కూడేరు: అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులకు తప్పనిసరిగా పౌష్టికాహారాన్ని అందించి, వారి వయసుకు తగ్గ బరువు, ఎత్తు ఉండేలా చూడాలని సీడీపీఓ శ్రీదేవి ఆదేశించారు. స్థానిక ఎమ్మార్సీలో అంగన్‌వాడీ కార్యకర్తలకు సెక్టార్ మీటింగ్ జరిగింది. సీడీపీఓ శ్రీదేవి ఈ సమావేశానికి విచ్చేసి మాట్లాడారు. అంగన్‌వాడీ కేంద్రాల నిర్వాహణలో అలసత్వం వహించినా, పౌష్టికాహారాన్ని పక్కదారి పట్టించినా చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో అడిషనల్ సీడీపీఓ ఎల్లమ్మ, సూపర్‌వైజర్లు అరుణ, రాజేశ్వరి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థినులకు అభినందన

బ్రహ్మసముద్రం : మండల కేంద్రంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాల విద్యార్థినులను ప్రిన్సిపాల్ సౌభాగ్యలక్ష్మి, సిబ్బంది అభినందించారు. గణతంత్ర వేడుకల్లో భాగంగా అనంతపురంలో నిర్వహించిన ఎన్‌సీసీ మార్చ్ ఫాస్ట్‌లో పాఠశాల విద్యార్థినులు ప్రతిభ కనబరిచారు. మార్చ్ ఫాస్ట్ ఇన్‌చార్జ్‌గా పాఠశాల పీడీ సంగీత శశికళ వ్యవహరించారు. విద్యార్థినులకు జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు అందించారు. మంగళవారం పాఠశాల ఎన్‌సీసీ అధికారిణి, పీడీ సంగీత శశికళను, విద్యార్థినులను పాఠశాల సిబ్బంది అభినందించారు. వైస్ ప్రిన్సిపాల్ కృపమ్మ, నారమ్మ, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE IV ADDITIONAL CIVIL JUDGE AND JMFC AT BALLARI

CRL.MC.NO.162 OF 2024

Between:
Bhaskar Reddy and others ... Petitioners
AND
The Tahsildar cum Registrar of Births and Deaths, Taluk Office, Ballari ...Respondent

NOTICE

To, **1) The Tahsildar cum Registrar of Births and Deaths Taluk Office, Ballari.** **2) Rajeshwari,** W/o. Late Prabhakar Reddy, aged about 47 years, Housewife, R/o. H.No. 9, Vaddara Oni, P.D Halli Village, Ballari Taluk and District. **3) Mallikarjuna Reddy,** S/o. Late Nagireddy, aged about 51 years, R/o. H.No. 9, Vaddara Oni, P.D Halli Village, Ballari Taluk and District. **4) Smt. V. Rathnamma** W/o. V. Nagaraj Reddy, D/o. Late Nagireddy, aged about 43 years, R/o. Malliketh, Pulakurthi Village, D.Hirehal Mandal, Ananthapur District. **5) Sheshadri Dhanalakshmi** W/o. Sheshadri Raghunath Reddy, D/o. Late Nagireddy, aged about 45 years, R/o. H.No. 2/33, O.C. Colony, Somalapuram Village, Kanekal Mandalam, Ananthapur District.

Whereas the above named petitioners have filed application against the respondent seeking death certificate of petitioner so Nagireddy, S/o. Malla Reddy who died on 09.10.1991 at above Paramadevanahalli Village, Ballari Taluk and District.

You are hereby summoned to appear in this court in person or by an Advocate duly instructed and able to answer all material questions relating to the claim or who shall be accompanied by some person able to answer all such questions, on the day **28-02-2025 at 11-00** 'O' Clock in the forenoon, to answer the claim And further you are hereby directed to file on that day a counter of your defense and to produce on the said day all documents in your possession or power upon which you base. Your defense, where you rely on any other document whether in your possession or power or not, as evidence in support of your defense you shall enter such documents in a list to be annexed to the counter).

Take notice that, in default of your appearance on the day before mentioned, the suit will be heard and determined in your absence.

Given under my hand and seal of this court on this **23rd day of January 2025** at Hosapete.

By Order of the Court

BHUVANESHWARI GURUVINA
Advocate for the Petitioners, Place: Ballari.
Chief Administrative Officer,
Hon'ble IV Civil Judge and JMFC, Ballari.

సమస్యల పరిష్కారంపై డిపో మేనేజర్‌తో చర్చ

రాయదుర్గంటౌన్: రాయదుర్గం ఏపీఆర్‌టీసీ డిపోలో నెలకొన్న సమస్యల పరిష్కారంపై డిపో మేనేజర్ శ్రీనివాసరావుతో ఏపీపీటీడీ ఈయూ నాయకులు మంగళవారం చర్చించారు. 19 డిమాండ్ల కూడిన వినతిపత్రాన్ని డిపో మేనేజర్‌కు అందించారు. డిపో మేనేజర్‌తో జరిగిన చర్చల్లో సమస్యల పరిష్కారం పట్ల సానుకూలత రావడంతో ఆందోళన విరమిస్తున్నట్లు ఏపీటీటీడీ ఈయూ నాయకులు బాషా, కేటీ రెడ్డి, రామలింగప్ప తెలిపారు.

బాధిత కుటుంబానికి బియ్యం అందజేత

కంబదూరు: తిమ్మాపురం గ్రామానికి చెందిన నారాయణ కుటుంబానికి ఆర్డీటీకి చెందిన స్త్రీశక్తి మహిళా కోఆపరేటివ్ బ్యాంకు ద్వారా బియ్యం అందించారు. మూడు నెలల క్రితం నారాయణ రోడ్డు ప్రమాదంలో గాయపడి బెంగళూరులో చికిత్స పొందుతున్నాడు. అతని భార్య శిల్ప పాముకాటుతో మృతి చెందింది. తల్లిదండ్రులు ఇద్దరూ లేకపోవడంతో పిల్లలు చార్విక్, తన్విక్, కృతిక దిక్కులేని వారయ్యారు. స్త్రీ శక్తి మహిళా కేపరేటివ్ బ్యాంక్ సభ్యులు కృపమ్మ, పద్మావతి, మాదేవి, జకరయ్య పాల్గొన్నారు.

వ్యాధులపై అవగాహన తప్పనిసరి

కూడేరు: పశువులకు వచ్చే వ్యాధుల పట్ల తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని మండల పశు వైద్యాధికారి శ్రీనివాసులు సూచించారు. మంగళవారం పశు అరవకూరులో పశు ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఎల్‌ఎస్‌ఏ భాగ్యలక్ష్మి, ఏహెచ్‌ఏలు రఘువర్ధన్, రామాంజనేయులు, యశోద, భవాని, దామోదర్ పాల్గొన్నారు.

ఉల్లాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

బొమ్మనహాళ్: మండలంలో ఉల్లాస్ అక్షరాస్యత కార్యక్రమాన్ని వలంటరీ టీచర్లు విజయవంతం చేయాలని వెలుగు ఏరియా కోఆర్డినేటర్ గోవిందప్ప అన్నారు. మంగళవారం స్థానిక వెలుగు కార్యాలయంలో ఉల్లాస్ అక్షరాస్యత పోస్టర్లను విడుదల చేశారు. ఏరియా కోఆర్డినేటర్ గోవిందప్ప మాట్లాడుతూ సమజానికి మేలు జరిగే విద్యా కార్యక్రమాన్ని ప్రతి వలంటరీ టీచర్ తన విధిగా భావించి 10 మందికి చదువు నేర్పించాలన్నారు. కార్యక్రమంలో ఏపీఎం రాజకుమార్, వలంటరీ టీచర్లు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని రాష్ట్రపతికి లేఖ

రాయదుర్గంటౌన్: ఐసీడీఎస్ ప్రాజెక్ట్‌లో పని చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయా సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రపతికి లేఖలు రాసినట్లు సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున, అంగన్‌వాడీ వర్కర్ల యూనియన్ నాయకులు రాధమ్మ, రాధిక తెలిపారు. ఈ మేరకు రాయదుర్గం ప్రాజెక్ట్ పరిధిలోని అంగన్‌వాడీలు రాష్ట్రపతికి పంపించే లేఖలను సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక ఐసీడీఎస్ కార్యాలయం వద్ద మంగళవారం ప్రదర్శించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్ల యూనియన్ నాయకులు రుద్రమ్మ, రూప, అనురాధ, శోభ, ఉలిగమ్మ, కృష్ణవేణి పాల్గొన్నారు.

రైతులకు సమాచారం ఇచ్చాకే రీ సర్వే చేయండి

కంబదూరు: రీసర్వేను పక్కాగా చేయాలని ఆర్డీఓ వసంతబాబు ఆదేశించారు. మంగళవారం మండలంలోని కర్తనపర్తిలో జరుగుతున్న రీ సర్వేను ఆయన పరిశీలించారు. రీ సర్వేపై ఆర్డీఓ సిబ్బందికి సలహాలు, సూచనలు అందించారు. తహసీల్దార్ బాలకిషన్, డీటీ లక్ష్మీనరసింహ, రీ సర్వే డీటీ గణేష్, డివిజనల్ సర్వేయర్ సూర్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా పెద్దమ్మ జాతర

కూడేరు: మండల పరిధిలోని అంతరగంగలో గ్రామ దేవత పెద్దమ్మతల్లి జాతరను మంగళవారం గ్రామస్తులు కనులపండువగా జరుపుకున్నారు. తొలుత అర్చకులు అమ్మవారికి క్షీరాభిషేకం తర్వాత పూజలు చేశారు.

బీటీ రోడ్డు పనుల పరిశీలన

వజ్రకరూరు: మండలంలోని పందికుంట తండా వద్ద జరుగుతున్న బీటీ రోడ్డు పనులను క్వాలిటీ కంట్రోల్ ఈఈ మల్లికార్జునమూర్తి మంగళవారం తనిఖీ చేశారు. పంచాయతీ రాజ్ రూరల్ డెవలప్‌మెంట్ ద్వారా రూ.1.85 కోటితో బీటీ రోడ్డు పనులు చేశారు. 2.6 కిలోమీటర్ల మేర బీటీ రోడ్డు పనులు చేశారు. క్వాలిటీ కంట్రోల్ డీఈ రవీంద్ర, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

రాయితీలను సద్వినియోగం చేసుకోవాలి

శెట్టూరు: పండ్ల తోటలు, కూరగాయల పంటలు సాగు చేసుకునే ఎస్సీ,ఎస్టీ రైతులకు ప్రభుత్వం ఉద్యానశాఖ ద్వారా రాయితీలు ఇస్తున్నట్లు మండల ఉద్యాన అధికారి గౌసియాబీ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. మండలంలో కొత్తగా పండ్ల తోటలు, కూరగాయలు (టమాట, బీర) రైతులు సాగు చేసుకుంటే 40 నుంచి 50 శాతం రాయితీ ఇస్తున్నట్లు తెలిపారు.

కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం

బెళుగుప్ప: మండల కేంద్రంలోని కాశీనాథ గోదాములో ఏపీ మార్క్‌ఫెడ్, నాఫెడ్ ఆధ్వర్యంలో కందుల కొనుగోలు కేంద్రాన్ని అధికారులు మంగళవారం ప్రారంభించారు. మండల ఏఓ పృథ్వీసాగర్, మార్క్‌ఫెడ్ ప్రతినిధులు పరమేష్, భాస్కర్‌లు ఎంపీపీ పెద్దన్నతో కలసి ప్రారంభించారు. క్వింటా ప్రభుత్వ మద్దతు ధర రూ.7,550 చొప్పున కొనుగోలు చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

కందుల కొనుగోలు

బొమ్మనహాళ్: ఖరీఫ్ సీజన్‌లో రైతులు పండించిన కందులను క్వింటాలు రూ.7,550 తో ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని ఏఓ సాయికుమార్ తెలిపారు. మంగళవారం స్థానిక వ్యవసాయ కార్యాలయంలో ఆయన సమావేశం నిర్వహించారు. ఏఓ మాట్లాడుతూ 2024 ఖరీఫ్ సీజన్‌లో కంది పంట మండలంలో 3,128 ఎకరాల్లో 1,257 మంది రైతులు సాగు చేశారన్నారు.

రికార్డుల నిర్వహణ పక్కాగా ఉండాలి

వజ్రకరూరు: రికార్డుల నిర్వహణ పక్కాగా ఉండాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మ సూచించారు. మంగళవారం మండలంలోని తట్రకల్లు గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాలు (1, 2)ను ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మా తనిఖీ చేశారు. ప్రహరీ నిర్మాణం, టాయిలెట్ తదితర పనులను పరిశీలించారు.

అమ్మవారి ఆలయంలో చోరీ

రాయదుర్గంటౌన్: పట్టణంలోని 31వ వార్డు శాంతి నగర్ ఆరోగ్య వాటర్ సమీపంలో చిన్న జిమ్మిచెట్టు వద్దనున్న అమ్మవారి ఆలయంలో నగలు చోరీకి గురయ్యాయి. ఈ విషయం ఆలస్యంగా తెలిసింది. అమ్మవారి మాంగల్య సరం, ముక్కుపుడక కనిపించ లేదు. చోరీ సొత్తు విలువ రూ.70 వేల దాకా ఉంటుందని ఆమె చెప్పారు. పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు చెప్పారు.